

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 10 | జూన్ | 2025 | పేజీలు : 20





## వంతుల వారిగా బడి పంతుళ్లు...

# బడిబాటకు ఎగనామం..!

- ఉపాధ్యాయుల నిర్లక్ష్యం
- తగ్గుతున్న ప్రవేశాలు..
- తల్లిదండ్రులకు అవగాహన లోపం
- తూతూ మంత్రంగా ప్రచార కార్యక్రమం..
- ఇలాగైతే ప్రభుత్వ లక్ష్యం నెరవేరేనా

చెన్నారావుపేట, జూన్ 9, మేజర్ న్యూస్ సూర్య : తప్పటడుగు నుంచి తప్పించాల్సిన ఉపాధ్యాయులు తప్పటడుగులు వేస్తున్నారు. పిల్లలను సక్రమార్గంలో నడిపించి భావితరాల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన వారు విధులకు ఎగనామం పెడుతూ వక్ర బుద్ధి ప్రదర్శిస్తున్నారా..! అంటే అవుననే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆశించిన మేర ఉపాధ్యాయులు అంతటి స్థాయిలో పనిచేస్తున్నారా అంటే సమాధానం వెతుక్కోవలసిన పరిస్థితి వస్తుంది. పూర్తి వివరాలకు వెళ్తే.. బడీడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం బడిబాట కార్యక్రమానికి విద్యా బోధనపై ప్రజల్లో అవగాహన కల్పించి బడీ బయట పిల్లలను బడిలో మిగతా 2లో..

## జనగామ జిల్లా లో పర్యటించిన శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారులు



జనగామ అర్బన్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాలో శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్ శర్మ, హరీష్ చౌదరి, క్యారలీన్, సలోని లు మిగతా 7లో..



2 లో

నేడు ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో

## అంగారక చతుర్థి

ఉదయం నుంచి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు

స్వామి వారికి నేడు విశిష్టమైన రోజు

డాక్టర్ శ్రీమాన్ సముద్రాల సుదర్శనాచార్యులు




సూర్య



## నేడు ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయంలో అంగారక చతుర్ధి

గీసుగొండ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య): జ్యేష్ఠ మాసం మంగళవారం చతుర్ధశి సరియగు నాడు భౌమ చతుర్ధి (అంగారక చతుర్ధి )అద్భుతమైన యోగ కారకమైన సుదినమని ఆలయ అర్చకులు డాక్టర్ శ్రీమాన్ సుదర్శనాచార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆరాధనకు విశిష్టమైన రోజు!కాలసర్ప దోష నివృత్తికై, నిష్పల కార్య సంసిద్ధికి, సంతానానికి, ఋణ బాధా పరిహారానికి, ముఖ్యంగా అనుకోని బాధలు, శత్రు బాధలు, నేటి రోజుల్లో నర దృష్టి తో పడే బాధలు ఆరోగ్య సిద్ధి, అనారోగ్య పరిహారానికి నేడు అద్భుతమైన రోజన్నారు..భౌమ చతుర్ధి సందర్భంగా ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేక,అర్చన, అలంకరణ జరుగనున్నట్లు ఆల య అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వయంభూ నా గే ంద్ర స్వామి ప్రత్యక్షంగా ఉన్న వల్మీకం గర్భాల యంలో ఉన్న ఏకైక దేవాలయం ఊకల్ నాగ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వయంగా నాగేంద్రుడు ఉన్న పెద్ద వల్మీకానికి (పుట్టకు ) అభిషేకంతో పాటుగా నాగ సుబ్రహ్మణ్యేశ్వర మూల విరాట్టుతో పాటు వల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు అభిషేకం వైభవంగా జరుగుతుంద న్నారు. విశేష అలంకారం, వేదోక్త ,పంచాసూక్త, సర్పసూక్త, కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.అభిషేకంలో పాల్గొనే భక్తులు ఉదయం 06గంటలకు ఆలయానికి చేరుకోవాలని తెలిపారు.

### వంతుల వారిగా బడి పంతుళ్లు ..

# బడిబాటకు ఎగనామం..!

మొదటి పేజీ తరువాయి..

చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని 12వ తారీకు నుంచి 19 వరకు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించింది. ఈ నేపథ్యంలో చెన్నారావుపేట మండల కేంద్రంలో మొదటి రోజు నుంచి నామమాత్రంగానే తప్ప ఎక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. బడిబాట నిర్వహించాల్సిన మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఏటా ఒక్క ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడడం పరిపాటిగా మారింది. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివియ్యలేని నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందుకు తోడుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో విధులకు హాజరు కాకుండా వంతుల వారిగా బడిబాట కార్యక్రమానికి ఏగనామం పెడుతూ వివిధ పాఠశాలల చెందిన ప్రధానోపాధ్యాయులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ జీతం పులు. విధులు నీల్లు అనే చందగా ప్రజాధనాన్ని దండుకుంటున్నారు. మండలంలో సెకండరీ ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పాఠశాల వైపు ఓర కంట్టైన చూడకపోవడం గమనర్హం.. రాష్ట్ర సర్కారు అందిస్తున్న పూర్తిగా వేతనం తీసుకుంటూ విధులకు డుమ్మా కొడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి మచ్చ తెస్తున్నారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున నేపథ్యంలో క్షేత్రస్థాయిలో బడిబాట కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అంతగా దృష్టి సారించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటీలను భాగస్వాములు చేయడంలో ను విఫలమయ్యారనే విమర్శలు కూడా వస్తున్నాయి.

**తగ్గుతున్న ప్రవేశాలు..** ప్రభుత్వ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది ఈ నెల 19 వరకు కార్యక్రమం కొనసాగుతుంది. ఇందుకు.సంబంధించిన మార్గదర్శకాలను ప్రతి మండలానికి పంపింది. అన్ని స్థాయిల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించింది, ప్రభుత్వ టీచర్లలో బోధన సామర్థ్యం పెంచేందుకు ఈసారి ప్రభుత్వం శిక్షణ కూడా ఇచ్చింది. కానీ మండల వ్యాప్తంగా చాలామంది టీచర్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. తూతూ మంత్రంగానే బడిబాట కార్యక్రమానికి పాల్గొనందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాల్ పోస్టర్లు, కరపత్రాలు ముద్రించి గ్రామాల్లో పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యపై అవగాహన చేయాలి కానీ మండలంలో 8 హై స్కూల్, 4 జిల్లా పరిషత్, ఒక కస్తూర్బా, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాల, 42 ప్రాథమిక పాఠశాలలో ఒకటి రెండు స్కూలు తప్ప ఎక్కడ కానరాలేదు, సర్కార్ బడులను ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ విద్య నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఎన్ని కార్యక్రమాలను తీసుకొచ్చినప్పటికీ కొంతమంది ఉపాధ్యాయుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం మసక బారుతుంది, ఎంతోమంది ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తుండగా కొంతమంది ఉపాధ్యాయులు ప్రైవేటు వ్యాపారం లాగా మూడు పువ్వులుగా ఆరు కాయలుగా పెంపొందించుకుంటూ ఉపాధ్యాయ వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు..**
**బి, సరళ చెన్నారావుపేట ఎంఈఓ**

ఈ విద్యా సంవత్సరంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు అందరూ విధులకు హాజరు కావాల్సి ఉంది. కానీ కొన్ని పాఠశాల ఉపా. ద్యాయులు హాజరు కాకపోవడం బాధాకరం. వెంటనే వారిపై విచారణ చేపట్టి విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటాం.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**


**పెట్రోల్ పంప్‌కు ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12 న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

వరంగల్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) , సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల2 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశా లలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో యూనిఫాం లు 34,878 యూనిఫాంలు స్టిచ్చింగ్ 100 శాతం పూర్తి అయిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాల ద్వారా జిల్లాలోని నర్సంపేట , వరంగల్ లో అనుమైన ప్రాంతాల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జెడ్పి సీఓ రాంరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, డి డబ్ల్యు ఓ రాజమణి తదితరులు పాల్గొన్నారు.





## మావోయిస్టుల కు సహకరిస్తే కఠిన చర్యలు



ములుగు జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : శివం ఉపాధ్యాయ, ఐపీఎస్ ఏఎస్పి ఏటూరునాగారం ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో బోదాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సీతారామపురం గ్రామాన్ని ఏ ఎస్ పి ఏటూరునాగారం శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది.శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ మావోయిస్టులకు ఎవరు సహకరించ వద్దని,సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అపరిత,అనుమానిత వ్యక్తులు ఎవరైనా గ్రామ పరిసర ప్రాంతాలలో సంచరిస్తే పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు.రాబోయే వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రవహిస్తున్న వాగులు దాటొద్దని,ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు.అదే విధంగా గ్రామస్తులకు దోమ తెరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సివిల్ అలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఇమాన్యుయల్ రాజు



స్టేషన్ ఘనపూర్,జూన్ 09,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి గుర్రం యాదగిరి నాన్న గుర్రం గురువయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన దశదిన జ్ఞాపకార్థం (10 వరోజు)కూడిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కుమారుడు సింగపురం ఇమాన్యుయల్ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురువయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు సింగపురం దయాకర్,ఎస్సీ సెల్ జిల్లా వైస్ ఛైర్మన్ సింగపురం నాగయ్య,జిల్లా సోషియల్ మీడియా కోఆర్డినేటర్ రడపాక రాజ్ కుమార్, జిల్లా నాయకులు కొత్తపల్లి భిక్షపతి,చేపూరి రాజశేఖర్, నర్సయ్య మహిళ మండలాధ్యక్షురాలు చింత జ్యోత్స్న,మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

### సోమారం గ్రామంలో నూతన భూభారతి చట్టంపై రైతులకు రెవెన్యూ అవగాహన సదస్సు తహసీల్దార్ శ్రీనివాస్



తొర్రూరు జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య) : భూభారతి నూతన రెవిన్యూ చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని తొర్రూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం గ్రామంలో జరిగిన భూభారతి రెవిన్యూ అవగాహన సదస్సులో, గ్రామంలో భూ వివాద సమస్యలపై, రైతుల నుండి 104 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తహశీ ల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం, మూలంగా గ్రామీణ రైతులకు భూ సమస్యల పరిష్కారానికి, ఈ చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు. గతంలో, భూ సమస్యలకు పరిష్కారం దొరకకుండా, కోర్టుల ద్వారానే, సమస్య పరిష్కరించే విధంగా ఉండేదని, ఇప్పుడు 1972 రెవెన్యూ చట్టం ప్రకారం, నూతన విధివిధానాలను, ఖరారు చేసి, స్థానిక మండల, రెవెన్యూ అధికారుల, తో పాటు కలెక్టర్ పరిధిలోనే సమస్య పూర్తిగా పరిష్కరించడానికి అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీని మూలంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది రైతులకు భూ సమస్యల పరిష్కారానికి, సులభతరం కానుంది అన్నారు. కావున ఈ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి, ఉండాలని భావనతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారుల సమక్షంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తుందన్నారు. దీని మూలంగా గ్రామీణ రైతులు నూతన భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, నరసయ్య, ఆర్ ఐ ఎండి నజీముద్దీన్, వీఆర్ఏ, దూకుంట్ల శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్



జనగామ అర్బన్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్ లు అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు వివిధ సమస్యల గురించి వినతులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . మొత్తం 64 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సీఎం ప్రజావాణి అర్జీలను, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. రేషన్ కార్డుదారులు జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించి (జూన్, జులై, ఆగస్టు) రేషన్ బియ్యం సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, ఈ మూడు నెలల రేషన్ బియ్యం ఈ నెల 30వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజావాణిలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీసీఎస్ఓ సరస్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

### సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు భూములను గుర్తించాలి

### రాష్ట్ర మంత్రి సీతక్క

### బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష



ములుగు ప్రతినిధి, జూన్ 9( మేజర్ న్యూస్ సూర్య) : నవంబర్ నాటికి ములుగు జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) సూచించారు. సోమవారం మంత్రి సీతక్క ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు సీఎం చేతులమీదుగా గత నవంబర్ లో శంకుస్థాపన చేసుకున్నామని, నిర్మాణంలో పురోగతి ఆశాజనకంగా లేదన్నారు. ఈనెల 12 నుంచి స్కూల్ రీ ఓపెన్ జరుగుతున్న నేపథ్యంలో యూనీఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ, పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.అంగన్వాడీలను బలోపేతం చేయాలని, పండుగ వాతావరణంలో ప్రారంభించాలన్నారు. జిల్లాలో పెట్రోల్ పంపుల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, దీని వల్ల 10కుటుంబాలు బాగుపడుతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, సాగు నీటిపారుదల, మెప్మా, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి 137 అర్జీలను ప్రజలు అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11, 12న సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం పర్యటన

### పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టిఎస్ దివాకర



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 09 9 మేజర్ న్యూస్: 2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంద ర్శనకు వస్తున్న సంద ర్భంగా పర్యట నకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ టీఎస్ దివాకర సోమవారం అధికారులను ఆదేశించారు. డా. ఎంసీ ఆర్ హెచ్ఆ ర్డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, 2024 బ్యాచ్కు చెందిన తెలంగాణ క్యాడర్ ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా ఐదుగురు అధికారులు 2025 మే 5వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు శిక్షణలో ఉన్నారని శిక్షణ లో భాగంగా భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 జూన్ 9వ తేదీ నుండి 14వ త వరకు 'తెలంగాణ దర్శన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారనిఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలు పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించనున్నారని కలెక్టర్ దివాకర్ తెలిపారు అధికారుల పర్యటనకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ సూచించారు.

## రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ

### రేషన్ షాపులలో రద్దీ ఉన్నచోట్ల టోకెన్ సిస్టం అమలు చేయాలి

### ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా రేషన్ డీలర్లు ఏర్పాట్లు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ షాపులలో రద్దీ ఉన్నచోట టోకెన్ సిస్టం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సివిల్ సప్లై అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ లో భాగంగా హమాలీ, ట్రాన్స్పోర్ట్, సర్వర్ జామ్, మేనేజ్మెంట్ సమస్యలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వర్ జామ్ ఉన్నట్లయితే ప్రత్యేకమైన డోంగిల్ ఏర్పాటు చేసుకొని నెట్ స్పీడ్ పెంచుకొని త్వరగా ఆన్లైన్ పనిచేసేలా చూడాలని, మేనేజ్మెంట్ విషయానికొస్తే రేషన్ షాపుల్లో రద్దీ ఎక్కువగా ఉన్నట్లయితే టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి ఉదయం 30, సాయత్రం 30 టోకెన్ పంపిణీ చేసి నిదానంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు.రేషన్ లబ్ధిదారులకు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలోఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని అధికంగా ఎండ ఉన్నచోట్లలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు. జిల్లాలో మూడు ఎమ్మెల్యేస్ పాయింట్ ఉన్నాయని అవి నర్సంపేట, వర్ధన్నపేట, ఎనుమాముల నుండి 509 రేషన్ షాపులకు ఇప్పటివరకు 8349 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించడం జరిగింది ఇంకా ను 6411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు హామలీలను పెంచి ట్రస్పోర్ట్ త్వరగా చేయుటకు సివిల్ సప్లై అధికారులు మానిటరింగ్ చేస్తూ త్వరగా రేషన్ బియ్యాన్ని పంపించ వలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ , స్టేజ్ వన్ కాంట్రాక్టర్ స్టేజ్ టూ కాంట్రాక్టర్స్ ఎమ్మెల్యేస్ పాయింట్ ఇంచార్జీలు, రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) , సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూకోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**పెట్రోల్ పంప్‌కు ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు**

**అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి**

**జూన్ 12 న పండగ వాతావరణం లో**

**పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

స్థాయిలో లేదని అన్నారు.పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో





మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను పూర్వ వైభవంగా తీసుకు రావడమే

# ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి ,జూన్ 9, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుది



ద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్య



లను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

**రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్**

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా



కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కన్నారావుపేట, నందిగామలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ, తహసిల్దార్ కృష్ణ, ఎంపిడిఓ నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు ముద్దు...ప్రైవేటు బడులు వద్దు




మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

భవిష్యత్తుకు బంగారు బాటలు వేయించండి

ఉచిత యూనిఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు

సన్న బియ్యంతో పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, త్రాగునీటి వసతి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

గురుకుల ప్రవేశ పరీక్షకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును

గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల గురించి ప్రచారం

అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో విద్యా బోధన

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

సంగెం, జూన్ 09 (మేజర్ న్యూస్ సూర్య ): ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ పేరున చేపట్టిన బడిబాట కార్యక్రమానికి ప్రజల నుంచి మిశ్రమ స్పందన వస్తున్నాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం సంగెం మండలం మొండ్రాయి ,ముమ్మిడివరం గ్రామలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025 సంవత్సర కార్యక్రమనికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో ఎంతో ఉన్నతమైన విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావా, యూనిఫారమ్స్ అందించటం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారనే మంచి నాణ్యమైన విద్యా అందుతుందన్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామలలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.విద్యతోనే సమాజంలోని



అంతరాలు పోతాయన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించేది విద్య



మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పుః ప్రారంభమైన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశామన్నారు.

### ప్రభుత్వ బడులకు ఆదరణ పెరిగింది

ప్రధానోపాధ్యాయులు విజయ మాట్లాడుతూ...ప్రభుత్వం ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టడంతో పాటు, మౌలిక సదుపాయల మెరుగునకు చర్యలు తీసుకుంటుంటంతో సర్కారు బడులకు ఆదరణ పెరిగింది. పౌష్టిక విలువతో కూడిన మధ్యాహ్న భోజనం, ఉచితంగా దుస్తులు, పుస్తకాల పంపిణీ చేస్తుండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకొస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీవో రవీందర్ ఉపాధ్యాయుల బృందం, పాఠశాల చైర్మన్ అనుముల శ్రీలత,మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు ప్రజా ప్రతినిధులు మహిళా సంఘాలు,పంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

### సీఎంఆర్ ఓ ప్రాజెక్టు సీసీఎల్ఏ సెక్రెటరీ మంద మకరందు

జనగామ అర్బన్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న భూభారతి సదస్సులు రైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని సీఎంఆర్ఓ ప్రాజెక్ట్ సిసిఎల్ఏ సెక్రటరీ మంద మకరందు అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ మండలం యశ్వంత్ పూర్ లోని పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహన తీరును సెక్రెటరీ ఆర్డీవో గోపి రామ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. భూభారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కొరకేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులను పరిశీలిస్తూ తెలియనివి ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదన్నారు. భూభారతిలో రైతుల ప్రతి ఒక్క సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్ తాసిల్దార్ హుస్సేన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేబుల్ ఆపరేటర్ల పై

# పోల్ టాక్స్ భారం మోపద్దు

### ఏం ఎస్ ఓ ల సంఘం విజ్ఞప్తి

### ఎమ్మెల్యే గండ్రకు వినతి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 09 మేజర్ న్యూస్: ఎన్నో సంవత్సరాలుగా ప్రజల వినోదానికి అనుగుణంగా కేబుల్ టీవీ ప్రసారాలను కొనసాగిస్తున్న కేబుల్ ఆపరేటర్ల పై ప్రభుత్వం పోల్ టాక్స్ భారం మోపడం సరైంది కాదని ఇండివిజువల్ కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేషాల రమేష్ బాబు అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇండివిజువల్ కేబుల్ ఆపరేటర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా కేబుల్ ఆపరేటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేశాల రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూమూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు ఇప్పటికే నష్టాలలో నడుపుతున్న కేబుల్ టీవీ లపైప్రభుత్వం టీఎస్ ఎన్పీడీసీఎల్ ద్వారా పోల్ టాక్స్ పేరుతో అదనంగా వాడుతున్న కరెంటు పోల్ లను లెక్కించి పోల్ టాక్స్ కట్టాలంటూ కేబుల్ టీవీ ఆపరేటర్ల పై అదనపు ఆర్థిక భారాన్ని మోపడం హేయమైనా చర్య అని ప్రభుత్వం తక్షణమే పోల్ టాక్స్ విధానాన్ని నిలిపివేయాలని, కేబుల్ టీవీ ఆపరేటర్లను కుటీర పరిశ్రమలు గా





గుర్తించి వివిధ శాఖల ద్వారా రుణ సదుపాయం కల్పించి కేబుల్ టీవీ లను ప్రోత్సహించాలని రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం కేబుల్ ఆపరేటర్లు ఎమ్మెల్యే క్యార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎస్ఈ తో ఫోన్లో మాట్లాడారు అదే విధంగాకేబుల్ ఆపరేటర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు



## గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

**మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలి**

**పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



వరంగల్, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతో పాటు ల్యాబ్ లతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు.శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించకపోవడం పై వార్డు ఇంచార్జి స్టాఫ్ నర్స్, ఇంచార్జి డైటీషియన్, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేయాలని ఆర్ ఎం ఓ ను ఆదేశించారు. అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలని, ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వరూప,డాక్టర్ సృజన, కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి




**పరకాల ఆర్డిసి డిపో నుండి పుణ్య క్షేత్రాలకు, ప్రత్యేక టూర్ ప్యాకేజీ లకు బస్సులు ఏర్పాటు**

**ఆర్టిసి బస్సులో సురక్షితంగా ప్రయాణం చేయండి**

**పరకాల ఆర్డిసి డిపో మేనేజర్ ఎం రవిచందర్**

పరకాల, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: పుణ్య క్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజిలను ప్రజలు వినియోగించుకోవాలని పరకాల ఆర్టిసి డిపో మేనేజర్ ఎం. రవిచందర్ తెలిపారు. సోమవారం పరకాల ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో విహార యాత్రల వివరాల పోస్టర్ ను డిఎం ఎం. రవిచందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎం ఎం. రవిచందర్ మాట్లాడుతూ అరుణాచలం కు డిలక్స్, మల్లూరు, భద్రాచలం, పర్ణశాల కు ఎక్స్ ప్రెస్, ధర్మపురి, బాసర కు ఎక్స్ ప్రెస్, మల్లూరు మేడారం,రామప్ప కు ఎక్స్ ప్రెస్ , వేముల వాడ , కొండగట్టు, గూడెం గుట్ట కు ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపిస్తున్న ట్లు తెలిపారు. పుణ్య క్షేత్రాలకు కాకుండా భక్తులకు అనుకూలమైన ప్రదేశాలు, విహార యాత్రలకు బస్సు లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రయాణికులు ఇటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుణ్య క్షేత్రాలను, విహార ప్రదేశాలను సందర్శించి ఆర్టిసి బస్సులో క్షేమంగా వెళ్లి లాభం గా తిరిగి రావాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9666919190, 9705479088 లో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా లో పర్యటించిన శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారులు

మొదటి పేజీ తరువాయి..

సోమవారం కలెక్టర్ కార్యాలయం కు చేరుకోగా అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ కుమార్ లు స్వాగతించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సమావేశమై జిల్లా ప్రాధాన్య అంశాలపై చర్చించారు. అనంతరం జనగామ మండలం లోని పెంబర్తి కో అపరేటివ్ సొసైటీ కార్యకలాపాలను అడిగి తెలుసు కున్నారు. వస్తువులను పరిశీలించారు. రఘునాధపల్లి లోని కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ విశిష్టతను అడిగి తెలుసు కున్నారు. వీరి వెంట లైజన్ అధికారులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రవీందర్ లు పాల్గొన్నారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**పెట్రోల్ పంప్‌కు ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి**

**జూన్ 12 న పాఠశాలల పున ప్రారంభం చేయాలి**

**-బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 9, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణారావులతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు





నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సి.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు.100 శాతం పిల్లలు బడులలో ఎన్రోల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిడబ్ల్యుఓ ధనమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారులు, రాజేశ్వర్, అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**31దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్**

ములుగు ప్రతినిధి, జూన్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రజావాణిలో స్వీక రించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31ఫిర్యాదులు అందగా అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు సంబంధించినవి 21, భూ సమస్యలు 4, ఇతర శాఖలకు సంబంధించినవి 6 ఉన్నాయి. వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారులు దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం




**జూన్ పదిహేను వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషి, సమన్వయంతో బాల కార్మికు వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమన్వయ నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ ప్రావిణ్య గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ,యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, పోలీస్ యూనిట్ , చైల్ హెల్ప్ లైన్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ గార్డెన్ లో ర్యాలీ, అనంతరం లేబర్ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఏఎస్ వినిత,ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్,జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,చైల్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఏహెచ్టియూ ఎస్ఐ పీ ఫిలిప్ రాజ్, పిసి రాము, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ,ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, సోషల్ వర్కర్స్ ఎం శ్రీనివాసులు, జి సునిత, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్, షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష, ప్రతినిధులుబి జమున, బి జ్ఞానేశ్వరి, చామంతి తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే ఇసుక రవాణా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి జూన్ 09మేజర్ న్యూస్ సూర్య : ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ తో పాటు ఐటిడిఏ ద్వారా అదనంగా 1500 ఇళ్లను పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర మంత్రి సీతక్కకే దక్కుతుందనీ అన్నారు. సీతక్క కీర్తిని,పేరును ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ గత పది ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ నాయకులది.బీ ఆర్ ఎస్ హయంలో 100 నుండీ 200 ఇసుక క్వారీలు పెట్టి ప్రజలను ఇబ్బంది కి గురి చేస్తూ అక్రమంగా తరలించారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ములుగు జిల్లాలో 10 నుండి 12 క్వారీలు మాత్రమే నడుస్తున్నాయని అవీ కూడా ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే ఇసుక రవాణా జరుగుతుందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని, మేడారంలో ఇసుక దందా ఎక్కడ జరిగిందో ఆధారాలతో మాట్లాడాలని హెచ్చరించారు. పూటకో పార్టీ మారుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్నా ప్రజాప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్, తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,మాజీ ఎంపీపీ ఎనగంటి లక్ష్మయ్య,సింగిల్ విండో డైరెక్టర్లు యాణాల సిద్ది రెడ్డి,రంగరాబోయిన జగన్,మండల నాయకులు గొని మధు,నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

### ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్



నెక్కొండ, జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. నెక్కొండలో సోమవారం ఈదునూరి కవిత అధ్యక్షతన ఎంసీపీఐ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెక్కొండకు చెందిన ఈదునూరి ప్రవళిక, బిర్రు యాకలక్ష్మి, ఈదునూరి శాంతమ్మ, దర్శనపు లక్ష్మి, కుక్కల రజితతో పాటు 20 మంది మంగళవారం ఎంసీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పానుగంటి నర్సయ్య మాట్లాడుతూ రాజ్యాంగము కల్పించిన పౌరుల హక్కులను హరించుట, వ్యతిరేకించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేటీకరణ గావించి ఆర్థిక, రాజకీయ లబ్ధి పొందుటకు పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అప్పగించుటకు, చేసే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు ప్రకటించి చట్టాలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన అప్పులను వెంటనే మాఫీ చేయాలని అన్నారు. గతములో సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేయడము, ఉపసంహరించుకోవాలని కోరారు. సామాజిక భద్రత క్రింద వ్యవసాయ కార్మికులకు, రైతులకు 60 ఏళ్ళు వయసు పైబడినవారికి నెలకు రూ. 10,000/-లు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. రైతులు మరియు వ్యవసాయ కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ వరకు ప్రభుత్వాలు ఉచితవిద్య, ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. ఉపాధి హామీ పథకము పని 200 రోజులు పొడిగించి గంటకు 80/- ఎనభై రూపాయలు వేతనము చెల్లించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని, లేనట్లయితే నెలకు రూ. 5,000/-లు అయిదు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఐనా చెల్లించాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులందరికి నెల ఒక్కంటికి రూ.26,000/-లు ఇరవై ఆరు వేల రూపాయలు చెల్లించాలని కోరారు. న్నికల్లో ప్రతి సంస్థలలో మహిళలకు 50% యాభై శాతము రిజర్వేషన్ తెచ్చే విధంగా చట్ట సవరణ చేయాలని అన్నారు. పర్యావరణ సంక్షోభము నుండి మురికి కాలువ నీటిని పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు, కాలుష్యానికి కారణమయ్యే బ్రిక్స్ దేశాల పరిశ్రమలను నిలువరించాలని కోరారు. త్రిపుర, మణిపూర్, నాగాల్యాంగ్ మరియు ఈశాన్య ప్రాంతాల గిరిజనుల భూముల నుండి వలసవాదులను వెళ్ళగొట్టి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మైనారిటి భాష, కమ్యూనిటి సంస్కృతి, మతాన్ని వ్యతిరేకించే నూతన విద్యా విధానాన్ని వెంటనే అమలు చేయకుండా, నిలుపుదల చేయాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ అసెంబ్లీ స్థానాలను, డీ లిమిటేషన్ పేరుతో తగ్గించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీఐ మండల ఉల్లి ప్రతాప్, బానోతు లాలు, బానోత్ చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

### - తహసిల్దార్ విజయ్ సాగర్

### - వర్ధన్నపేట లో బడిబాట కార్యక్రమంపై సమావేశం

వర్ధన్నపేట జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో విద్యారుల నమోదు శాతాన్ని పెంచాలని వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ మామునూరు శ్రీధర్ లు అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభ వర్ధన్నపేట పట్టణం , ఇల్లంద ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఇల్లంద, వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విజయ, రంగా అనిల్ కుమార్ అధ్యక్షత వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల సమన్వయం తో మండలంలో విధ్యార్థుల నమోదు శాతాన్ని ఎక్కువ గా పెంచడానినకి కృషి చేయాలని , గ్రామస్థాయిలో ఏఏపిసి కమిటీలు, విఓఏలు, మహిళా సంఘాలు, యువత, తల్లిదండ్రులు, అంగన్వాడీ లు ప్రతి రోజు బడిబాట కార్యక్రమం లో భాగస్వామ్యులై ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్,వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సదుపాయం,అత్యాదునిక డిజిటల్ విద్యా,ఉన్నత చదువులు చదివి ఎంతో భోధన అనుభవం కలిగిన ఉపాద్యాయులు ఉన్నారని, తదితర అనేక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఎక్కువ అడ్మిషన్స్ వచ్చే విధంగా గ్రామస్థాయిలో కూడళ్లలో గ్రామ సభలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల మౌలిక వసతులు,మన ఊరు మన బడి,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాల ద్వారా కల్పించి,ఉపాద్యాయుల కొరత లేకుండా చేసిందని, ప్రభత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి డిజిటల్ విద్య అందిస్తోందని అన్నారు. విధ్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బెట్రీస్, ఉపాధ్యాయులు డి రాజకుమారి, టి శ్రీనివాస్, జి సురేష్, పి రమణారావు, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, మదన్మోహన్, అశోక్, సునీత, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.







# పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్,మధ్యాన్నభోజనం

### గీసుగొండ ఎంపీడీవో - కృష్ణవేణి

### ఎంఈవో - వై.సాంబయ్య

### ధర్మారంలో హైస్కూల్ లో బడిబాట కార్యక్రమంపై సమావేశం




గీసుగొండ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని గీసుగొండ ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు.సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట మండల స్థాయి కార్యక్రమం ధర్మారం ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ కృష్ణవేణి అద్యక్షత వహించగా కన్వీనర్ గా మండల విద్యాశాఖ అధికారి వై.సాంబయ్య వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణవేణి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయం తో మండలంలో విధ్యార్థుల నమోదు శాతాన్ని ఎక్కువ గా పెంచడానినకి కృషి చేయాలని,గ్రామస్థాయిలో ఏఏపిసి కమిటీలు,విఓఏలు,మహిళా సంఘాలు, యువత, తల్లిదండ్రులు ,అంగన్వాడీ లు ప్రతి రోజు బడిబాట కార్యక్రమం లో భాగస్వామ్యులై ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వివరించాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్స్,వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన సదుపాయం,అత్యాదునిక డిజిటల్ విద్యా,ఉన్నత చదువులు చదివి ఎంతో భోధన అనుభవం కలిగిన ఉపాద్యాయులు ఉన్నారని,తదితర అనేక సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలన్నారు.మండల విద్యాశాఖ అధికారి వై.సాంబయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనే మండలంలో ఎక్కువ అడ్మిషన్స్ వచ్చే విధంగా గ్రామస్థాయిలో కూడళ్లలో గ్రామ సభలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్నీ రకాల మౌలిక వసతులు,మన ఊరు మన బడి,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్ర మాల ద్వారా కల్పించి,ఉపాద్యాయుల కొరత లేకుండా చేసిందని, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి డిజిటల్ విద్య అందిస్తోందని అన్నారు.విధ్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగిం చుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని అన్నారు. కార్యక్రమంలో గీసుగొండ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ జి. విట్టోభ,ఏ.పి.ఎం సురేష్,గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యా యులు సంపత్ రావు, అనిత, జ్యోతిర్మయి,మండల సమాఖ్య అధ్యక్షురా లు కవిత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ప్రధానోపాద్యాయినిలు,మండల విద్యాశాఖ సిబ్బంది,మహిళలు,ఆశా వర్కర్ లు, అంగన్వాడీ టీచర్స్, యువత, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



### అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 09 మేజర్ న్యూస్: జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 22 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశ్యం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి,అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సులు పరిశీలించిన ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హార్, జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య :భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని దబ్బగట్టు, నాచారం గ్రామాల్లో సోమవారం రోజున భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. దబ్బగట్టులో నిర్వహించిన భూ భారతి సదస్సు కార్యక్రమాన్ని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు పరిష్కారం చెయ్యాలని తహసీల్దార్ కె రవికుమార్ కు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని అమలు చేస్తున్నదని తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. భూభారతి తో రైతుల కష్టాలు తొలిగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల



### : మాజీ జెడ్పీటీసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్

### నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కడియం కృషి

### జోరుగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

జఫర్ గడ్, జూన్ 9 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో గత పదిహేనువ ఎదురు చూస్తున్న పేదవాడు ఇంటికల నెరవేరనున్నదని మాజీ జెడటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి నిర్మాణ, ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో, పేదింటి వారి కల నెరవేరడం, ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు మీద కాలయాపన చేసి,ప్రజలను మభ్యపెట్టిందే, తప్ప, ప్రజల కోరిక నెరవేర్చిందేం లేదంటూ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు నిరాడంబరంగా, చేరుతుండడంతో ఓర్వలేని ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నాయకులు, వారి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే,ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తున్నారనినియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గ విద్యార్థుల కోసం, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని, జఫర్గడ్ మండలంలో మంజూరి చేయించడంతోపాటు, నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం కోసం, ఇంటిగ్రేటెడ్ ఆఫీసును ఘనపూర్ హెడ్ క్వార్టర్ లో మంజూరి చేయించి, నిర్మాణ పనులు చేపట్టడమే గాక, వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి మంజూరు ఇప్పించి, నిర్మాణ పనులు



వేగవంతం చేయడంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాత్ర కీలకమైనదని ఆమె పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేక, ప్రతిపక్ష నాయకులకు ఏమని విమర్శించాలో, తెలియక, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో, వేలు పెట్టి, భూతద్దంలో చూపెట్టే ప్రయత్నం చేస్తూ, ఏదేదో ప్రగల్బాలు పలుకుతూ, ఎమ్మెల్యే బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని,వారు అనవసరమైన రాద్ధాంతాలు మానుకొని, పేదింటి ప్రజల ఇళ్ల నిర్మాణం, సహకారం చేసుకునే దిశగా, వారి వంతుగా, కూడా కృషి చేయాలని, హితవు పలికారు..కులమని, మతమని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, ప్రజలను విభజించి, పాలించాలనుకునే ,రాజకీయ నాయకులకు, భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో అందరూ కలిసి రావాలని కోరారు. అలాగే ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తిచేసుకుని వచ్చే దసరాను ఇందిరమ్మ ఇంటిలో జరుపుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# స్వర్గీయ మల్హార్ రావు సేవలు మరువలేనివి

## ఘనంగా మల్హర్రావు వర్ధంతి

మల్హార్, జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య : మలహర్ రావు 36వ వర్ధంతి సందర్భంగా మల్హార్ రావు మండలంలోని కొయ్యూరు సెంటర్లో గల స్వర్గీయ బెల్లంకొండ మల్హర్రావు విగ్రహానికి మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు స్వర్గీయ బెల్లంకొండ మల్హర్రావు మారుమూల గ్రామాల్లో అనేక విద్య, వైద్యం, రవాణా, విద్యుత్ తదితర సౌకర్యాల కల్పనకు కృషి చేసిన నాయకుని సేవలు మరువలేనివని ఆనాడు మారుమూల మండలంలో చీకటి రోజులను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని తెలుపుతూ నూతన గ్రామాలను నెలకొల్పి వాటికి విద్యుత్ సౌకర్యం అందించడంలో ఆయన కృషి ఎంతో అమోఘమైనదని వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, మండల నాయకులు తాజుద్దీన్ వాల యాదగిరిరావు, తొగరి శ్రీనివాస్, ఎల్ పి హెచ్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆజ్మీర సమ్మయ్య నాయక్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, నాయకపోడు సంఘం జిల్లా కార్యదర్శి గుంటి రమేష్, తాడిచర్ల ఎంపిటిసి సభ్యులు రావుల కల్పన మొగిలి, మాజీ సర్పంచులు శనిగరం రమేష్, అడ్డూరి కుమారస్వామి, బుడిద మల్లేష్, మార్కెట్ కమిటీ,సింగల్ విండో మాజీ డైరెక్టర్లు దేవర్నేని రాజేశ్వరరావు, మల్కా



రాజేశ్వరరావు,నాయకులు పంచిక మల్లేష్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్,మాజి ఉప సర్పంచులు తోట రాజేశ్వరరావు, శ్రీశైలం, పలు గ్రామాల అధ్యక్షులు పురుషోత్తం రావు ,మధుసూదన్ రావు, నారా రమేష్, పులి రామన్న పంతకాని వెంకట్రాజమ్, వేల్పుల లక్ష్మణ్,సినియర్ నాయకులు రాజు, గుంటి బాపు, మంతని సమ్మయ్య, లచ్చయ్య, తిరుపతి, రఘువరన్, శ్రీనాథ్, సాగర్, శ్రీకాంత్, సమ్మయ్య, శ్రీకాంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ట్రాక్టర్ తో బావిలో పడి యువ రైతు మృతి



రేగొండ, జూన్ 09,మేజర్ న్యూస్ (సూర్య) : వ్యవసాయ భూమిలో దున్నుతుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి ట్రాక్టర్ తో సహా బావిలో పడి యువ రైతు మృతి చెందిన ఘటన సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన బోయిని తిరుపతి రాజ్(30) అనే యువ రైతు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు.ఇదే క్రమంలో సోమవారం తన వ్యవసాయ భూమి వద్ద ఆయిల్ పామ్ లో రోట్వేటర్ కొడుతూ బావి పక్కనే ఉన్న ముళ్ళ పొదలను చదును చేస్తుండగా వెనక్కి వచ్చే క్రమంలో పక్కనే ఉన్న వ్యవసాయ బావి లో అదుపుతప్పి ట్రాక్టర్ తో సహా తలకిందులుగా పడి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. గ్రామస్తుల సహాయంతో మృతుడిని బయటకు తీయగా కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుని తండ్రి బోయిని రాజయ్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వ్యవసాయ పనుల్లో యంత్రాలను ఉపయోగించేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా పోలీసులు కోరారు.

## మాదిగల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి



జఫర్ గడ్, జూన్ 9 మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాతిగా ఉన్నాడని, మంత్రివర్గంలోకి మాదిగ సామాజిక వర్గం నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని తీసుకొని మాదిగ జాతికి మంత్రివర్గంలో అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ కుల సంఘ నాయకుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్లప్పుడు మాదిగ పక్షపాతిగా ఉంటూ ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి గడిచిన టిఆర్ఎస్ కెసిఆర్ కుటుంబం పాలనలో అణిచివేతకు గురైన మాదిగలకు పెద్దన్నగా అండగా నిలబడుతూ అవకాశం వచ్చిన ప్రతిసారి ప్రతిచోట అవకాశాలు కల్పిస్తూ మాదిగల పక్షపాతిగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి యావత్ మాదిగ జాతి ఎల్లప్పుడు అండగా ఉంటుందని మరికొందరు మాదిగ ఎమ్మెల్యేలకి ప్రభుత్వ లో భాగస్వాములు అయ్యే విధంగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి పదవి కోసం ఐక్యతతో కృషిచేసిన మాదిగ ఎమ్మెల్యేలు వేముల వీరేశం కాల్వపల్లి సత్యనారాయణ మందుల సామ్యూల్ లక్ష్మి కాంతారావు కాల యాదయ్య ఇతర నాయకులందరికీ మాదిగ కుల ప్రక్షాళ ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి టౌన్ జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య:సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంట్రాక్టు అసోసియేషన్ హాల్లో చేని శ్రీనివాస్ కుమార్తెలు శ్రీనిక, శ్రీనిధి ల కర్ణవేదన మహోత్సవ కార్యక్రమ ంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, తోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





## 31దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

ములుగు ప్రతినిధి, జూన్ 9 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31ఫిర్యాదులు అందగా అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు సంబంధించినవి 21, భూ సమస్యలు 4, ఇతర శాఖలకు సంబంధించినవి 6 ఉన్నాయి. వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సిహెచ్.మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారులు దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రఫాయెల్ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే దొంతి



చెన్నరావుపేట , జూన్ 9 , మేజర్ న్యూస్ సూర్య :ఫాదర్ రఫాయెల్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే దొంతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో ఫాదర్ ఏటుకూరి రఫాయేల్ దినకర్మ కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ తిమ్మారయిని పహాడ్ గ్రామంలో జన్మించిన ఫాదర్ రఫాయేలు నిత్యం ప్రజాసేవలో జీవించి ఎంతో మంది పేదవారికి తనవంతుగా సాహయ సహకారాలు అందించి ఎంతోమంది మన్నన పొందారు.మానవ సేవే మాధవ సేవగా భావించి ఎంతగానో కృషి చేసిన ఫాదర్ రఫయేలు ను స్మరించుకుంటూ అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా భాదకర మని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

### పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి




పరకాల, జూన్ 09, మేజర్ న్యూస్ సూర్య: నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుండి 112 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## వెంకటేష్ కుటుంబానికి కోటగుళ్లు పరిరక్షణ కమిటీ చేయూత

### దశదినకర్మకు క్వింటాల్ బియ్యం వితరణ

గణపురం రూరల్ జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన పసునూటి వెంకటేష్ కుటుంబానికి కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వెంకటేష్ దశదినకర్మకు రూ.5 వేల తో ఒక క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీలో పనిచేసిన వెంకటేష్ ను గుర్తు చేసుకుంటూ కమిటీ సభ్యులు సంయుక్తంగా బియ్యాన్ని అందజేశారు.

## కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఎంపిడిఓకు వినతి పత్రం అందజేత



మల్హర్, జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర,జిల్లా జెఏసి పిలుపు మేరకు సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల ఎంపిడిఓ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నో అటెండెన్స్,నో. డిఎస్ఆర్ విధానాన్ని కంటిన్యూ చేయాలన్నారు.ఒకవైపు డ్యూటీ చేస్తూనే డిఎస్ఆర్ యాప్ కు వ్యతిరేకంగా నిరసన,ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి,కోశాధికారి సాయిచరణ్,ఉపాధ్యక్షులు రజిత,శివ ప్రసాద్,సంయుక్త కార్యదర్శి సతీష్ తోపాటు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి బోనాల మొక్కులు.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 9.మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో గొల్లలు తమ కులదైవమైన గంగమ్మ తల్లి ఆలయంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద గొల్ల జక్కుల దేవేశ్వరరావు,సారక గొల్ల దిద్దిరామయ్య ఆద్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు చెల్లించి,డప్పు సప్పుడులతో నైవేద్యాన్ని సమర్పించి,తమ మొక్కులు చెల్లించారు,ఈ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా రావాలని,పాడి పంటలు సమృద్ధిగా కలగాలని,దేవత చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకొని ఆనందంగా పండుగ జరుపుకున్నారు. గంగమ్మ తల్లి వేడుక సందర్భంగా గొల్లలు తమ బంధువులను పిలిపించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దిడ్డి వీరబాబు,తిరుమలేశు, విడబోయిన అంజయ్య,కసినబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు,వీల్ చైర్స్ పంపిణీ చేసిన చేతన ఫౌండేషన్.





బయ్యారం, జూన్ 9 మేజర్ న్యూస్,సూర్య చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం సోమవారం చేతన ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లబ్ధిదారులకు ట్రై సైకిళు ,,వీల్ చైర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంచేందుకు,వారిని గొప్పగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందనీ సామాజికంగా బాధ్యత కలిగిన సంస్థల నుంచి ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి అని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రెసిడెంట్ వెనిగళ్ళ అనిల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే మా చేతన ఫౌండేషన్ లక్ష్యం.ఈ సాధనాల ద్వారా వారు స్వతంత్రంగా జీవించాలనే ఉద్దేశంతో మేము ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పసుమర్తి రంగారావు,దొడ్డ సీతారామయ్య,చంద్రకాని నవీన్,మాదినేని నరసింహారావు,షేక్ రషీద్, స్వరూప్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# "ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం "



**విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద వేడుకలు.**

జనగామ టౌన్ 09. (సూర్య):–జనగామ, సోమవారం : హిందూ సామ్రాజ్య నిర్మాణకర్తగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలుస్తారని, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానికి హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీక అని మోహనకృష్ణ భార్గవ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కూడలిలోని శివాజీ చౌక్ వద్దగల శివాజీ విగ్రహం వద్ద హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వీర శివాజీ, భారత్ మాతాకీ జై అంటూ హిందూ ఏకతా నినాదాలు చేసారు. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యం, రాఖేష్, మాస రాజు, అంబటి బాలరాజు, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి రోజున శివాజీ మహారాజ్ క్షత్రియులందరికీ అధిపతిగా, హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తగా, సనాతన ధర్మ పరిరక్షకుడిగా, ఛత్రపతిగా బిరుదాంకితుడై పట్టాభిషిక్తుడు అయ్యారని. నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం ఈ తిథిని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కిరాతక పాశ్చాత్య పాలకుల నుండి విముక్తికి, మన దేశం, స్వరాజ్యం, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానానికి సంకేతమని, హిందువుల సంఘటిత శక్తికి, చైతన్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుందని అన్నారు. పాశం శ్రీశైలం మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటికి హిందువుల ఉనికికి కారణమని, ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువులకు నిత్యస్మరణీయుడని, హిందూ సామ్రాజ్య నిర్మాణంలో ఆయన కృషిని కొనియాడారు.వారి స్ఫూర్తిగా హిందూ సమాజ నిర్మాణానికి కృషిచేయలని అన్నారు.

# బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య తీరేదెప్పుడు....!





బయ్యారం జూన్.9 మేజర్ న్యూస్.సూర్య బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుందని ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి అనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే వ్యాపారులు సిమెంట్ రేకులు, డ్రమ్ములు, కరెంట్ పైపులు,వివిధ రకాల సమండ్లు డ్రైనేజీ ధాటి రోడ్డు పైనే ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్ పాత్ పైన వ్యాపారం చేసే వారికి కిరాయిలకు ఇస్తూ రోడ్డు మరింత ఇరుకుగా మారుస్తున్నారు.ఇల్లందు–మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా ప్రకటించినా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.బస్టాండ్ సెంటర్లో వాహనాలు తీసుకొచ్చి పార్కింగ్ చెద్దామన్నా ఫుట్ పాత్ పై వ్యాపారులు చేసే వారు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.రామాలయం సెంటర్ నుండి జగ్గుతండా సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టే ద్విచక్ర వాహనాలు,తోపుడుబండ్లు,కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు,ఫ్రూట్స్ షాప్, పాన్ షాప్ వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి మెయిన్ రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి కొత్త పేట గంధంపల్లి సంతను వేరే చోటికి మార్చినట్లు బయ్యారం మండల కేంద్రంలో కూడా వ్యాపారులకు వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మండల కేంద్రంలో ప్రధాన బ్యాంకుల దగ్గర పార్కింగ్ స్థలం లేక బ్యాంక్ ఖాతాదారులు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేస్తు ఉంచడంతో ట్రాఫిక్ నమస్య అధికమవుతుందని అంటున్నారు.మెయిన్ రోడ్డు వద్ద దుకాణాల ఎదుట తోపుడు బండ్లు పెట్టించి నెలకు వారి వద్ద కిరాయి వసూలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కల్గిస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపుతప్పి మనుషులకు ఎలాంటి ప్రమాధాలు జరగకముందే సంబందిత అధికారులు స్పందించి ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు.



జనగామ టౌన్ జూన్ 09. (సూర్య):– వేసవి కాలంలో జనగామ మండలం చౌడారం గ్రామం లో అథ్లెటిక్స్ విభాగంలో నిర్వహించిన ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేసిన సలేంద్రి శ్రీనివాస్ గారు ఈ సందర్భంగా మాట్లాడిన కోచ్ సురేష్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేసవి లో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తుంది అని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెలకువలు నేర్చుకున్నారని యాసారపు ఆర్య రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ లో జనగామ జిల్లా తరపున పల్గొన్నాడని తెలిపి ఆర్య ను ప్రత్యేకంగా అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పిఈటి గంగశెట్టి మనోజ్ కుమార్, కోచ్ మునిగే సురేష్, యాసారపు కరుణాకర్, కర్ల శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

## "మైనార్టీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం". కేబినెట్ లో మైనార్టీలకు మొండిచేయి. మైనార్టీల సమస్యల పరిష్కారం కొరకు మైనార్టీ మంత్రిని నియమించాలి. టికే ఎస్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి.



ఆత్మకూరు జూన్ 09, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ లను విస్మరిస్తూనే.. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో మైనార్టీలకు మంత్రి పదవి కేటాయించకుండా మొండి చేయి చూపించిందని తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మైనార్టీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనార్టీ మంత్రులు లేని కారణంగా గత కొన్ని నెలలుగా అనేక మైనార్టీ సమస్యలు పెండింగులో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ గురుకులాలు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయన్నారు. మైనార్టీ విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ మైనార్టీ ఉచిత డిగ్రీ కళాశాల లేక తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందన్నారు. మైనార్టీ స్టడీ సర్కిల్, అలాగే వక్ఫ భూముల సర్వే, వక్ఫ ట్రిబ్యునల్ ఏర్పాటు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి వక్ ఫ్ బోర్డులో మైనార్టీ సంక్షేమ శాఖలో ఉద్యోగ నియమాకాలు జరగలేదని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో ఓసీలు బీసీలు , ఎస్సీలు ఎస్టీల్లో నూ మంత్రివర్గం లోకి తీసుకున్నా రాష్ట్ర ముఖ్యమంత్రికి మైనార్టీ నుండి ఒక్కరు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీలను ఓటు బ్యాంకు కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్న కాంగ్రెస్ అధిష్టానం ఆలోచనా సరళిని మార్చుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మైనార్టీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే క్యాబినెట్లోకి మైనార్టీ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జరుపుల విజయ్ నాయక్



మరిపెడ,జూన్ 09,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన ప్రభుత్వ విప్ ల్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్ర నాయక్ మరియు అధిష్టానానికి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు లంబాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండెచప్పుడు ఆయనే రామచంద్ర నాయక్ కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఎస్టీ సామాజిక వర్గం నుంచి రాష్ట్రంలో సముచిత ప్రాధాన్యత కల్పించడంపై సర్వత్ర హర్షత్ రేఖాలు వ్యక్తమవుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి, మరింత ప్రజాసేవ అందించే భాగ్యం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అధిష్టానం తనపై ఎలాంటి బాధ్యత ఉంచిన శిరసావహిస్తానని అన్నారు. తన నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని,తాను ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

జనగామ టౌన్ జూన్09(సూర్య):- ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ను బలోపేతం చేసి బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి అని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మికుల వ్యవస్థను అంతం చేద్దాం అనే నినాదంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు ఈ దేశం అభివృద్ధి చెందాలంటే నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలన్నారు బాలలు స్వేచ్ఛగా ఉండే వాతావరణాన్ని కల్పించాలి ప్రతి చిన్న విషయానికి మందలించవద్దన్నారు బాలలు బడిలో ఉండాలి పనిలో ఉంటే నేరమని బాల కార్మికులు పనిలో ఉంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ కి 1098 సమాచారం అందించాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా హొటల్లో ఇటుక బట్టీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల పిల్లల కోసం వర్క్ సైడ్ స్కూల్ ఇటుక బట్టి యజమానులు ఏర్పాటు చేయాలి అని కార్మికుల పిల్లల ఆరోగ్యం కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని వర్క్ సైడ్ స్కూల్ నిర్వహించని ఇటుక పట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా



ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు

## శ్రీ సోమేశ్వర స్వామివారికి వెండి కిరీటం సమర్పించిన భక్తుడు



పాలకుర్తి జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ వారికి వెండి కిరీటం భక్తుడు సోమవారం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటాయపాలెం కు చెందిన భక్తుడు ఇటుకల రాజు శ్రావణి దంపతులు రూ. 32,000 విలువైన సోమేశ్వర స్వామికి 258 గ్రాముల మిశ్రమ వెండి కిరీటం ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్,మత్తగజం నాగరాజు, ఓం ప్రకాష్ మరియు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఈనెల 10న జరుగు సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గంగసాని (గబ్బెట) రఘుపాల్ సంస్కరణ సభను జయప్రదం చేయండి




సిపిఎం నాయకులు

పాలకుర్తి జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)ఈనెల 10న జరుగు సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు జనగామ ప్రాంత ఉద్యమ నాయకుడు కామ్రేడ్ రఘుపాల్ సంస్కరణ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు.సోమవారం పాలకుర్తి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో సిపిఎం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమికోసం. భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా నిజాం రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో గంగసాని గోపాల్ రెడ్డి తిరుమల్ రెడ్డి సాయిధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ పేదల పక్షాన పోరాటం చేసిన నాయకులు తిరుమలరెడ్డి గోపాల్ రెడ్డి అని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన కామ్రేడ్ రఘుపాల్ వెటర్నరీ డాక్టర్ గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన ఉద్యోగం వదులుకొని తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న రఘుపాల్ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కామ్రేడ్ అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య లీలమ్మ పెంపకంలో విజయవాడలో 10 సంవత్సరాలు ఉన్నాడని. జనగామ ప్రాంతాన సిపిఎం నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో పాల్గొని పేదల పక్షాన పోరాడిన నాయకుడు కామ్రేడ్ రఘుపాల్ గారనీ అన్నారు. పీడిత ప్రజల ప్రజల పక్షాన ఉద్యమాలను నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ రఘుపాల్ గారి ఆశయాలను కొనసాగింపు దీనిలో భాగంగా ఈనెల 10న జరిగే రఘుపాల్ సంస్కరణ సభ కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఉంటుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బెల్లి సంపత్, నక్క రవి, తోటకూరి నరసయ్య, గడ్డి సమ్మయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణం చేయండి మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ బస్సుల ఏర్పాటు



మహబూబాబాద్ టౌన్ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ డిపో నుండి వివిధ ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలకు మరియు విహార ప్రదేశాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ బస్సు లను అతి తక్కువ ఖర్చుతో నడుపబడుచునవి అన్ని టీజీఎస్ ఆర్ టి సి మహబూబాబాద్ డిపో నుండి ఐదు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేశారని కావున ప్రయాణికులుఈఒట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుణ్యక్షేత్రాలను మరియు విహార ప్రదేశాలను సందర్శించి అమ్మ వడి లాంటి ఆర్టీసీ బస్సులో క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని మహబూబాబాద్ డిపో మేనేజర్ డిపో మేనేజర్ ఎం శివ ప్రసాద్ఈఒక్క ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుణ్యక్షేత్రాలను మరియు విహార ప్రదేశాలను సందర్శించి అమ్మ వడి లాంటి ఆర్టీసీ బస్సులో క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9959226054,9441713896 సంప్రదించాలన్నారు.

## బేరువాడలో జోరుగా బడిబాట..



కేసముద్రం, జూన్ 9 : కేసముద్రం మండలం, బేరువాడ గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం జోరుగా నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామంలో కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల, యుపిఎస్ బేరువాడ సంయుక్తంగా నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో స్టేషన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజుగారు,బేరువాడ ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరువాడ యుపిఎస్ లో 8వ, తరగతి పూర్తి చేసిన 12 మంది విద్యార్థులను కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అదేవిధంగా వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 4 రు యుపిఎస్ బేరువాడలో అడ్మిషన్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, ఉప్పలయ్య, చందర్, యుపిఎస్ బేరువాడ ఉపాధ్యాయులు బానోత్ వాగ్య,కోడం శ్రీనివాస్, పిల్లల తల్లిదండ్రులు సుధాకర్, వీరు, మంగీలాల్,విద్యార్థులు రామోజీ, రోజా, శ్రావణి పాల్గొన్నారు.

# బిర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడాలి....



గుగులోత్ కిషన్ నాయక్

మహబూబాబాద్ జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివాసి పోరాట యోధుడు బిర్సా ముండా 125 వ వర్ధంతినీ దళిత, గిరిజన, ప్రజా సంఘాల, వామపక్ష పార్టీల సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటి సారిగా బ్రిటీష్ వలస పాలకుల, సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది ఆదివాసి లేనని అందులో ముందు వరుసలో ఉన్నది బిర్సా ముండా అని, భూమి కోసం,భుక్తి కోసం విముక్తి కోసం, జల్, జంగిల్, జమీన్ కోసం బిర్సా ముండా ఆదివాసీలందర్నీ ఏకం చేసి, ఆదివాసుల పై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆదివాసి ప్రజల పై జరుగుతున్న అణిచివేత దోపిడీపై బ్రిటిష్ పాలకుల పై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు అని కొనియాడారు. ఆదివాసులకు అడవిపై, భూమిపై సర్వహక్కులు తమవేనని అజ్ఞానంలో ఉన్న ఆదివాసి సంతాలు, ముండా తెగలకు చైతన్యపరిచి సంతాల్, శివ కాల్ విప్లవాల స్ఫూర్తితో బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసి వీరుడు భగవాన్ బిర్సా ముండా,ఆయన అతి చిన్న వయసులోనే 25 సంవత్సరాలకే జైల్లోనే దేశ ప్రజల విముక్తి కోసం వీర మరణం పొందిన గొప్ప వీరుడు, అనేక రాష్ట్రాలలో బిర్స ముండా ను భగవానుగా కొలుస్తారని, బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసుల హక్కుల కోసం, రక్షణ కోసం ఆదివాసుల చట్టాలను కాపాడుటకు అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు, వామపక్షవాదులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి కొత్తపల్లి రవి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, గుగులోతు హరి నాయక్,గుగులోత్ బీమా నాయక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, న్యాయవాదులు వాసం ఆనంద్, మోహన్ నాయక్,పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి పి.మధు, డీబీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పోలేపాక వెంకన్న, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంద శశి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగమణి, శంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు..

# నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు విక్రయించే వారిపైచర్యలు తీసుకోవాలి




డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్న

నెల్లికుదురుజూన్ 9 మేజర్ న్యూస్(సూర్య) నకిలీ విత్తనాలు,నకిలిఎరువులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలోఅఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలోరైతు సమస్యలపై పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నరేష్ కి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూఖరీఫ్ సీజన్ ప్రారంభం అవడంతోరైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలనిఅన్నారు. బహిరంగ మార్కెట్లలో నకిలీ విత్తనాలుఅమ్మే వారి లైసెన్సులు రద్దు చేయాలని,ఏవో,ఏ ఈ ఓ లునిత్యం తనిఖీలు చేపట్టాలని అన్నారు. నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులుసరిపడ అందుబాటులో ఉండాలని అన్నారు. ఎస్సీ ఎస్టీరైతులకు ఉచితంగా విత్తనాలను అందజేయాలని మిగిలిన రైతులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వాలనిబ్లాక్ మార్కెట్లను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీతొర్రూరు డివిజన్ నాయకులు ఇరుగు అనిల్,గుగులోతు కనుకు, సోమయ్య,రాజు,లక్ష్మి పాల్గొన్నారు.

## అసైన్మెంట్ యాక్ట్ చట్టం ద్వారాభూ సమస్యలు పరిష్కరించాలి

**.సిపిఎం మండల కార్యదర్శి సైదులు**

**తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన సిపిఎం మండల నాయకులు....**



నెల్లికుదురు జూన్ 9 మేజర్ న్యూస్(సూర్య) అసైన్మెంట్ యాక్ట్ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించాలనిసిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అన్నారు.సోమవారం మండలంలోనిమునిగల వీడు గ్రామంలో నిర్వహించిన భూభారతికార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ చందానరేష్ కుభూ సమస్యలపై సిపిఎం మండల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరంసైదులు మాట్లాడుతూగతంలో కొంతమందికి అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం వల్ల ఇప్పుడున్న పరిస్థితుల్లోఆ భూములు పంపకాలు చేస్తున్న ప్రజలుతిరిగి పట్టాలు కావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొనిపట్టాలు చేస్తున్న కొంతమంది దళారులువారి నుంచి ప్రభుత్వభూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరారు.ఇల్లు లేని నిరుపేదలు ఓమండలంలోఅనేకమందిఉన్నారని, అక్రమనకుగురైనభూములనుప్రభుత్వంస్వాధీనపర్చుకొని భూ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమచ్చ వెంకన్న,భూక్య బిక్షపతి,సత్యనారాయణ,యాకూబ్,ఉప్పలయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.సామాజిక సేవ కార్యకర్తలు గ్రామస్తులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కమలాపూర్ గ్రంధాలయం కు లైబ్రేరియన్ ను నియమించాలి

**- గ్రంధాలయ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్ కు వినతి పత్రం అందజేసిన కత్తి రమేష్**



కమలాపూర్ జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయం కు లైబ్రేరియన్ ను నియమించాలని గ్రంథాలయ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్ కు కమలాపూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కత్తి రమేష్ వినతి పత్రం అందజేశారు. గ్రంథాలయంలో ఉన్న పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కత్తి రమేష్ మాట్లాడుతూ కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించాలని గ్రంథాలయ చైర్మన్ ను కోరినట్లు తెలిపారు. పేరుకే గ్రంథాలయం తప్ప అందులో మౌలిక వసతులు కానీ పుస్తకాలు కానీ అందుబాటులో లేవన్నారు. గ్రంథాలయం జ్ఞానాన్ని అందించడంలో, చదవడానికి ప్రోత్సహించడంలో, సమాజానికి సేవ చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. గ్రంథాలయం ద్వారా ఎంతోమంది మేధావులుగా తీర్చిదిద్దబడ్డారని పేర్కొన్నారు. అలాంటి గ్రంథాలయం లైబ్రేరియన్ లేక సమస్యల వలయంలో ఊగిసలాడుతుందన్నారు. ఆ గ్రంథాలయంలో స్వీపరే అన్నీ తానై పని చేస్తున్నాడని రెగ్యులర్ లైబ్రేరియన్ ను నియమించాలని కోరారు. లైబ్రేరియన్ ను నియమించి అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ తప్పకుండా గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేస్తానని లైబ్రేరియన్ నియామకం కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు కత్తి రమేష్ తెలిపారు.

# వడ్డెకొత్తపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ





**ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు,**

**-మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు,**

**కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం పేదల సంక్షేమం,**

**-గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్**

పెద్దవంగర, జూన్ 9, (సూర్య న్యూస్)ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతిగా ఇందిరమ్మ ఇల్లు అని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 23 మంది లబ్ధిదారులకు గాను ఆరుగురు లబ్ధిదారులైన తంగళ్ళపల్లి అరుణ, జంగిలి స్వరూప, తాటిపాముల రేణుక, పాక అపర్ణ, దంతాలపల్లి ఉపేంద్ర,దంతాలపల్లి పద్మ లకు హౌసింగ్ ఏఈ హిమబిందు గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేశ్ తో కలిపి భూమి పూజ చేసి ముగ్గు పోయించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు,గూడు,గుడ్డ ఎంతో ముఖ్యమైన అవసరాలని దానిలో భాగంగానే అర్హులైన ప్రతి పేదవాడికి గూడును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేద ప్రజల ప్రభుత్వమని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని, ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లు వెంకన్న యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలుసాని మల్లేష్, శిరంశెట్టి వసంత, ఎస్ కే సైదులు, చట్టు యాకన్న, ఎఫ్ఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, నాయకులు ఎర్రగొల్ల రమేష్, బండారి వెంకన్న, గుల్లపల్లి సదానందం, కుమ్మరి రామ్మూర్తి,పాక అనిల్ కుమార్, భాషబోయిన యాకన్న, శివరాత్రి సంపత్, రమేష్, వెంకన్న, హనుమంతు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల స్వీకరణ




**దేవరుప్పుల తహశీల్దార్ ఆడెపు అండాలు**

దేవరుప్పుల జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య):భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు రైతుల నుంచి దరఖాస్తు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవరుప్పుల తహశీల్దార్ ఆడెపు అండాలు మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సింగరాజుపల్లి గ్రామంలో రైతుల నుండి 61 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు సర్వేయర్ అరుణ జ్యోతి పంచాయతీ కార్యదర్శి జిలుకర వెంకన్న రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పైసా ఖర్చు లేని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య... పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి.. మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి టెన్త్ క్లాస్ టాపర్ కు సన్మానం...




కేసముద్రం, జూన్ 9: పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తల్లిదండ్రులను కోరారు. పెనుగొండ ఉన్నత పాఠశాలలో చదివిన యశ్వంత్ సాయి పదవ తరగతి వార్షిక ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపి 549/600 మార్కులు సాధించి టెన్త్ క్లాస్ టాపర్ గా నిలిచినందుకు గాను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యశ్వంత్ సాయి, అతని తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. గూడూరు మండలంలోని అప్పరాజు పల్లి గ్రామానికి చెందిన మండల శ్రీను, సరస్వతి దంపతుల కుమారుడు యశ్వంత్ సాయి చిన్నప్పటి నుండి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపేవాడని, ప్రభుత్వ పాఠశాలల్లో పేద బలహీన బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలియజేయుటకు ఈ విద్యార్థి సాధించిన మార్కులే నిదర్శనమని తెలియజేశారు.అదేవిధంగా తల్లిదండ్రులందరూ ఆలోచించి పైసా ఖర్చు లేని ప్రభుత్వ పాఠశాలలో చదివించి మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, అందుకు మా ప్రభుత్వ పాఠశాలలు ముందు ఉంటాయని తెలిపారు. జడ్పిహెచ్ఎస్ పెనుగొండ పాఠశాలలో అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ పెనుగొండ పాఠశాలలో అత్యుత్తమ మైన విద్యా బోధన మా పిల్లలకు అందుతుందని మా పిల్లల్ని తల్లిదండ్రుల వలె ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణలో చదువు నేర్పుతున్నారని చెప్పారు. ఈ సన్మాన సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అంజయ్య, హుస్సేన్ వెంకటగిరి,భాస్కర్, సత్యం,రవి,భీముడు, కిషన్,మల్లేశం,విజయ్ చందర్, అప్పరాజుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు నుండి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి..



కేసముద్రం,జూన్ 9:గుర్తు తెలియని రైలు బండి నుండి కిందపడి ఓ గుర్తు తెలియని సుమారు 40-45 సంవత్సరాల వయసు కలిగిన వ్యక్తి ఇంటికన్నె కేసముద్రం రైల్వే స్టేషన్ల మధ్య డౌన్ లైన్లో 416/20-22 మైలురాయి వద్ద కింద పడి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రైల్వే హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు క్రీమ్ కలర్ 3/4 షార్ట్,నేవీ బ్లూ కలర్ టీ-షర్ట్ , బ్రౌన్ కలర్ ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడని,నల్లని తల వెంట్రుకలు,గడ్డం మీసాలు కలిగి ఉన్నాడని, ఎత్తు 5.5, చామన ఛాయ రంగు, గుండ్రని ముఖం, గుర్తుపట్టుటకు కుడిపక్క చాతి పై పుట్టుమచ్చ కలదని తెలిపారు. మృతుని వద్ద దానాపూర్ టు పెరంబుర్ వరకు గల రైల్వే వెయిటింగ్ లిస్ట్ టికెట్ ఉన్నదని,మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు గాని,గుర్తింపు కార్డులు లేవని, రైలు బండి నుండి ప్రమాదవశాత్తు పడి మృతి చెంది ఉంటాడని ఆయన తెలిపారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ లో భద్రపరిచి నట్లు మృతునికి సంబంధించిన ఏమైనా వివరాలు తెలిసినచో ఎస్. రవీందర్ రెడ్డి-రైల్వే హెడ్ కానిస్టేబుల్ వరంగల్, ఫోన్ నెంబర్లు 9849749220,8712658585కు సమాచారం అందించాలని తెలిపారు.

# ఈదులపూసపల్లి గ్రామంలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు








### నలుమూలన నుండి తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు జాతి కులాలకు అతీతంగా నిర్వహించే ఓర్సు ఉత్సవాలు జరుపుకోవడమే ఈ పండగ ప్రత్యేకత ముక్కులను చెల్లించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ దంపతులు

మహబూబాబాద్ టౌన్ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని, ఈదులపూసపల్లి గ్రామంలోని హజరత్ సయ్యద్ ఇమామ్ షావాలి దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డా భూక్యా ఉమా మురళీ నాయక్...ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళి నాయక్ మాట్లాడుతూ.. ఈదులపూసపల్లి గ్రామంలో జరిగే ఓర్సు ఉత్సవాలు ప్రత్యేకతజాతులకు కులాలకు అతీతంగా నిర్వహించే ఈ పండగ సయ్యద్ ఇమాంస వాళ్ళ దర్గా యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ కేవలం ముస్లిం సోదరులే కాకుండా వివిధ మతాలకు చెందిన భక్తులు ఈ దేవుని కొలవటం ఓ ప్రత్యేకత ఈ యొక్క దర్గా దర్శనం ఉంచుకున్న వారి యొక్క కోరిన కోరికలు నెరవేరుతున్నడం ఈ దర్గా యొక్క విశిష్టత అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల తీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే డా" మురళి నాయక్...





### గత ప్రభుత్వంలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ భూములకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ప్రభుత్వంపై చెడ్డ పేరు తీసుకువస్తే చర్యలు తప్పవు

మహబూబాబాద్ టౌన్ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా పట్టణకేంద్రం లో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ లో ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారుల తీరుపై మండిపడ్డారు...గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ మునిపాలిటీ పరిధిలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ స్థలాలకు ఇండ్లు నిర్మించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని అధికారులపై మండిపడ్డారు...అసలు ప్రజల అవసరాలకోసం వినియోగించుకోవాల్సిన గ్రీన్ ల్యాండ్లను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొనిఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సబబుకదని వాటి పై తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు...అభివృద్ధి పథంలోమహబూబాబాద్ నియోజక వర్గం పరుగులు పెడుతున్నదీనికి.కొంత మంది అధికారులు తీరు తల నొప్పిగా మారిందన్నారు... కానీ నియోజక అభివృద్ధికి కొంత మంది అధికారుల పని తీరు తల నొప్పిగా మారిందన్నారు...ప్రజా పాలనలో రేవంత్ సర్కార్ లో నిరుపేదలకు ఇండ్లు, పేదల కడుపునిండా సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్ వంటి పథకాలు, వీటితో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందు ఉంచమని ఈ సందర్భంగా తెలియజేశారు.రానున్న వర్ష కాలం దృష్ట సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు దోమల మందును పిచికారి చేయాలని, అలాగే మున్సిపాలిటీ పరిధిలో విధి లైట్ల సమస్య ను తక్షణమే పరిష్కరించాలని , డ్రైనేజ్ వ్యవస్థనుక్లియర్ గా ఉంచుకోవాలని గ్రామాలలో డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు..అంతేకాకుండా రైల్వే ట్రాక్ ప్రజలు ఒక వైపు నుండి మరొక వైపుకు వెళ్లలన్న అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు కావున వారి కోసం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను తక్షణమే నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు...ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు...

## దళితరత్న అవార్డు అందుకున్న పడమటింటి యేసు పాదం





దేవరుప్పుల జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలోని కడవెండి గ్రామానికి చెందిన దళిత ఉద్యమ నాయకులు, సామాజిక సేవకులు పడమటింటి యేసు పాదం కు దళిత రత్న అవార్డు వరించింది. ఆయన నేపథ్యం బాల్య విద్యాభ్యాసం చేస్తున్న రోజులలోనే భారతదేశ స్వతంత్ర సమరయోధులను స్మరిస్తూ.. మహాత్మా జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల ఆలోచన విధానంతో వారి త్యాగాలకు ఆకర్షితులై, వారి స్ఫూర్తితో నాటి నుంచి నేటి వరకు దళితులు బడుగు బలహీన వర్గాలకు చెందిన బహుజనుల పట్ల జరుగుతున్న అన్యాయాలను, వారిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, ఎక్కడ అన్యాయం జగిగితే అక్కడ ఎదురు నిలబడి పోరాట%శీ% చేస్తున్న దళిత నాయకులు పడమటింటి యేసు పాదం మాదిగ ప్రస్థానాన్ని గుర్తించి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యేసు పాదం మాట్లాడుతూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘంలో ఒక రాష్ట్ర నాయకుడిగా, దళిత బహుజనుల పట్ల నేను చేసిన పోరాటాలు, ఆరాటాలు గుర్తించి నాకుఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, నా దళిత బహుజనుల పట్ల నా కంఠంలో ఊపిరి ఉన్నంతవరకు పోరాడుతానని హామీ ఇచ్చారు. ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో దళితరత్న అవార్డును ప్రధానం చేసిన నటుడు బాబు మోహన్ జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ విఆర్ శ్రీనివాస్ కు ఇతర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. దళితరత్న అవార్డు అందుకున్న యేసు పాదం ను పలువురు విద్యావంతులు మేధావులు దళిత బహుజన నాయకులు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

### పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

### భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య):పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరుపేదల కల నెరవేరుతుందని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అందులో భాగంగానే సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య నాయకులు రెడ్డి రాజుల రమేశ్ చలమారెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 19 వన్డే క్రికెట్ మ్యాచ్ లో మహబూబాబాద్ జట్టు హనుమకొండ పై 85 రన్స్ తో ఘన విజయం





## జట్టును అభినందించిన మహబూబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ టౌన్ జూన్ 09 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంట్రా డిస్ట్రిక్ట్ హనుమకొండ వరంగల్ మహబూబాబాద్ జనగాం భూపాలపల్లి ములుగు ఆరు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్స్ లో హనుమకొండ జిల్లా జట్టుపై సోమవారం నాడు అండర్ 19 వన్డే క్రికెట్ మ్యాచ్ లో మహబూబాద్ జట్టు 85 రన్స్ తో ఘన విజయం సాధించింది. ఈ సందర్భంగా నేడు హనుమకొండ జిల్లా జట్టు మహబూబాబాద్ జిల్లా జట్టు



తలపడగా హెూరాహెూరీ జరిగిన మ్యాచ్ లో మహబూబాబాద్ జట్టు 187 పరుగులు సాధించగా జట్టులో సాయి కృష్ణ బ్యాటింగ్ లో రాణించి 68 పరుగులు సాధించడం జరిగింది అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన హన్మకొండ జిల్లా జట్టు కేవలం 102 రన్స్ చేసి ఆల్ అవుట్ అవ్వడం జరిగింది. దీనితో మహబూబాబాద్ క్రికెట్ జట్టు 85 పరుగుల భారీ తేడాతో గెలుపొందడం జరిగింది చాపల జస్వంత్ ఐదు వికెట్లు తీసి మంచి ప్రతిభ కనబరిచినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వరుసగా గెలుస్తున్న మహబూబాబాద్ క్రికెట్ జట్టును మహబూబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని మహబూబాబాద్ జిల్లా జట్టు మంచి విజయాలు సాధించాలని అందుకు క్రీడాకారులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దుటకు తన వంతు కృషి చేస్తానని బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు జట్టు గెలవడంతో కోచ్ మెతుకు కుమార్స, హాయ కోచ్ తోట వినయ్ కుమార్, ఐలి సంతోష్ ఆనందం వ్యక్తపరిచారు.

# వివాహిత హత్య కేసును ఛేదించిన పోలీసులు

## నిందితుడి అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

### వివరాలు వెల్లడించిన ఖాజీపేట్ ఏసీపీ



భీమదేవరపల్లి, జూన్ 09(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో జరిగిన ఓ వివాహిత హత్యకేసును పోలీసులు ఛేదించారు. ప్రతీకారంతోనే హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఖాజీపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సోమవారం వెల్లడించారు. మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోల సుమలత(40) వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబంతో జీవిస్తోంది. మూడు సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు అనే వ్యక్తి తన లేగ దూడ చనిపోయిన విషయంలో సుమలత కు బావ అయిన కోల సంపత్ తో గొడవపడ్డాడు. ఈ ఘటనలో రాజు రెండు రోజులు జైలుకు వెళ్లొచ్చాడు. ఈ కేసులో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న సుమలత కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పవద్దని రాజు ఆమెను బెదిరించాడు. ఈ క్రమంలో 2 నెలల క్రితం కేసు విషయంలో సుమలత కొడుకు వెంకటేష్ పై రాజు గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటనలో ముల్కనూర్ పోలీసులు రాజు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి 60 రోజులు రిమాండ్ కు తరలించారు. ఇటీవల బెయిల్ పై బయటకు వచ్చిన రాజు సుమలత పై ప్రతీకారంతో రగిలిపోయాడు. ఈనెల 11న కేసు ట్రయల్ కు రావడంతో కోర్టులో సాక్ష్యం చెప్పవద్దంటూ సుమలతను మళ్లీ బెదిరించడం మొదలెట్టాడు. సుమలతను చంపితే కేసు నుండి బయటపడవచ్చని భావించిన రాజు ఈనెల 5న ఆమె ఇంటికి వెళ్లి తన వెంట తీసుకువెళ్లిన గొడ్డలితో సుమలత తలపై బలంగా కొట్టాడు. దీంతో సుమలత అక్కడికక్కడే మృతి చెందింది. సుమలత చనిపోయిందని నిర్ధారించుకున్న రాజు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా ఆదేశాల మేరకు, ఏసిపి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి నిందితుడిని ముల్కనూర్ గ్రామ శివారులో పట్టుకొని హత్యకు ఉపయోగించిన గొడ్డలి, సెల్ ఫోన్, బైక్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ లు సాయిబాబు, ప్రవీణ్ కుమార్, దివ్య లను ఏసిపి అభినందించారు.

# జాతీయ మెరిట్ స్కాలర్షిప్ కు ఉప్పల్ బాలిక ఎంపిక



కమలాపూర్ జూన్ 09 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహమ్మద్ మాహిన్ జాతీయ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కొరకు దేశవ్యాప్తంగా వేల మంది విద్యార్థులు పోటీ పడగా హనుమకొండ జిల్లాలో 64 మందిలో బాలికల ఉన్నత పాఠశాల నుండి మహమ్మద్ మాహిన్ ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ స్కాలర్షిప్ ద్వారా నెలకు వెయ్యి రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు 48 వేల రూపాయలు విద్యార్థిని మాహిన్ అకౌంట్ లో జమ అవుతాయని తెలిపారు. జాతీయస్థాయిలో వేల మంది విద్యార్థులతో పోటీపడి ఈ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందన్నారు. మాహీన్ విజయం పట్ల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పత్రాల అందవేత



ఎనమాముల, జూన్ 09 ,మేజర్ న్యూస్ సూర్య, అంబేద్కర్ భవనంలో సోమవారం వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కేఆర్ నాగరాజు చేతుల మీదుగా 3 వ డివిజన్ కు 69మంది లబ్ధిదారులకు ఇండ్ల పత్రాల అందవేత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె.ఆర్ నాగరాజు , 3 వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షి భారాణి అనిల్ ,3 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ పెద్దన్న , జన్ను అరుణకర్, ఎండి అంజద్, పైడిపల్లి యువజన అధ్యక్షుడు గొల్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు

## బయోఇంధనాలు, బయోరిఫైనరీలపై అభివృద్ధి మరియు ఆవిష్కరణలపై ఐదు రోజులపాటు ఎన్ఐటి వరంగల్లో ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు



కాజీపేట జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య) ఎన్ఐటి వరంగల్ "జీవ ఇంధనాలు మరియు బయోఫైనరీస్‌లో పురోగతి, ఆవిష్కరణల"పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ని నిర్వహిస్తుంది. బయోటెక్నాలజీ విభాగం, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్‌తో కలిసి, "జీవ ఇంధనాల కోసం అడ్వాన్స్‌మెంట్స్ అండ్ ఇన్నోవేషన్స్ ఎఫైన్యూయబుల్స్ మరియు బయోస్టైనబుల్స్ అండ్ ఇన్నోవేషన్స్" అనే అంశంపై ఐదు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ని విజయవంతంగా నిర్వహించింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ భారతదేశం అంతటా వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 80 మంది అధ్యాపకులు మరియు పరిశోధకుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని చూసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ శిరీష్, డీన్ (ఆర్ అండ్ డి), డాక్టర్ రామరాజు, బయోటెక్నాలజీ విభాగాధిపతి, మరియు డాక్టర్ ఓంకార పి., నేటి ప్రపంచంలో స్థిరమైన ఇంధన పరిష్కారాల కోసం పెరుగుతున్న అవసరాన్ని నొక్కిచెప్పారు. నీట్ పుదుచ్చేరి డైరెక్టర్ మరియు ఐ.ఐ.టి ఖరగ్‌పూర్‌లో ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ మకరంద్ మాధవ్ ఘంగ్రేకర్ కీలకోపన్యాసం చేశారు, మురుగునీటి శుద్ధి మరియు వనరుల పునరుద్ధరణకు సంబంధించిన వినూత్న వ్యూహాలను వివరించారు - వృత్తాకార బయో ఎకానమీలో కీలకమైన అంశాలు. వారం రోజుల పాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ నిపుణులచే గొప్ప సెషన్‌లను కలిగి ఉంది, బయోఫైనరీ డెవలప్‌మెంట్‌లోని సవాళ్లపై ఉద్దేశపూర్వకంగా చర్చించడానికి మరియు పాల్గొనేవారి మధ్య చురుకైన సంభాషణ ద్వారా సహకార పరిష్కారాలను అన్వేషించడానికి ప్యానెల్ చర్చ కూడా నిర్వహించబడింది. ఎఫ్‌డిపిని బయోటెక్నాలజీ విభాగం నుండి డాక్టర్ ఆశిష్ ప్రభు మరియు డాక్టర్ సూరజ్‌భన్ సెవ్దా సమన్వయం చేసారు, ఇది సెషన్‌లను సజావుగా నిర్వహించడం మరియు ప్రభావవంతమైన డెలివరీని నిర్ధారిస్తుంది.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం.










## నేరుగా లబ్ధిదారుల ఖాతాలో 4విడతలలో 5లక్షలు రూపాయల నగదు జమ అవుతాయి.

## వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.

హసన్‌పర్తి, జూన్ 9, మేజర్ న్యూస్ (సూర్య).పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1,2,3,43,44,45,46,55, 56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను సోమవారం మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణిగారు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క




తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డిని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు.మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు.పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ డిఈ, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భార్య వేధింపులు తాళలేక ఆర్మీ జవాన్ ఆత్మహత్యాయత్నం







Dear friends నేను చనిపోతున్న
మా అమ్మను మీ అమ్మలా గా చూసుకోండి.
నా చావు కి కారణం valla ki
Telusu
valla ... వల్ల నేను చనిపోతున్న
అన్న అమ్మ జాగ్రత్త.
మన village lo Volley ball Team
Brathakali epudu Game ni
vadhali vadhu.


**- గడ్డి మందు తాగి సూసైడ్ అటెంప్ట్**

**- అన్న అమ్మను బాగా చూసుకో, వాలీబాల్ ఆట బతకాలి అంటూ సూసైడ్ నోట్**

శాయంపేట,జూన్ 9, మేజర్ న్యూస్ సూర్య : భార్య వేధింపులు తట్టుకోలేక ఓ ఆర్మీ జవాన్ ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గడ్డి మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశారు. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికిల్ల ప్రవీణ్ తిరుమలగిరిలోని టెరిటోరియల్ ఆర్మీ 125 బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన రజినిక అనే అమ్మాయితో 2020లో వివాహమైంది. అయితే గత కొంత కాలంగా భార్యాభర్తలిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్యతో పాటు అత్తింటి వారు సైతం ప్రవీణ్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డ్యూటీకి వెళ్లకుండా ఐడీ కార్డు దాచి పెట్టి వేధించారు. ప్రవీణ్ రెండు నెలల క్రితం డ్యూటీకి వెళ్లగా తన భార్య బెటాలియన్ వద్దకు వెళ్లి గొడవ చేసింది. పై అధికారులకు లేనిపోని విషయాలన్నీ చెప్పి ప్రవీణ్ పరువు తీసింది. దీంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. సెలవుల నిమిత్తం ఈ నెల 6న ఇంటికి తిరిగొచ్చిన ప్రవీణ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి హన్మకొండకు వెళ్లాడు. ఈ నేపథ్యంలోనే 8వ తేదీన అక్కడే గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయాన్ని తన అన్న ప్రసాద్‌కు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వెంటనే ప్రవీణ్‌ను ఓ ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి తిరుమలగిరిలోని మిలటరీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. అటెంప్ట్‌కు ముందు ప్రవీణ్ సూసైడ్ నోట్ రాశారు. 'డియర్ ఫ్రెండ్స్ నేను చనిపోతున్నా. నా చావుకి కారణమెవరో వాళ్లకు తెలుసు. వాళ్ల టార్చర్ తట్టుకోలేకపోతున్నా. అన్నా అమ్మను జాగ్రత్తగా చూసుకో. మన గ్రామంలో వాలీబాల్ టీమ్ బతకాలి. ఎప్పుడూ గేమ్‌ను వదలొద్దు' అని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు.

# బయోఇంధనాలు, బయోరిఫైనరీలపై అభివృద్ధి మరియు ఆవిష్కరణలపై ఐదు రోజులపాటు ఎన్ఐటి వరంగల్లో ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు




కాజీపేట జూన్ 9 మేజర్ న్యూస్ (సూర్య) ఎన్ఐటి వరంగల్ "జీవ ఇంధనాలు మరియు బయోఫైనరీస్‌లో పురోగతి, ఆవిష్కరణలు"పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ని నిర్వహిస్తుంది. బయోటెక్నాలజీ విభాగం, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్‌తో కలిసి, "జీవ ఇంధనాల కోసం అడ్వాన్స్‌మెంట్స్ అండ్ ఇన్నోవేషన్స్ ఎఫైన్యూయబుల్స్ మరియు బయోస్టైనబుల్స్ అండ్ ఇన్నోవేషన్స్" అనే అంశంపై ఐదు రోజుల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ని విజయవంతంగా నిర్వహించింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ భారతదేశం అంతటా వివిధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 80 మంది అధ్యాపకులు మరియు పరిశోధకుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని చూసింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ శిరీష్, డీన్ (ఆర్ అండ్ డి), డాక్టర్ రామరాజు, బయోటెక్నాలజీ విభాగాధిపతి, మరియు డాక్టర్ ఓంకార పి., నేటి ప్రపంచంలో స్థిరమైన ఇంధన పరిష్కారాల కోసం పెరుగుతున్న అవసరాన్ని నొక్కిచెప్పారు. నీట్ పుదుచ్చేరి డైరెక్టర్ మరియు ఐ.ఐ.టి ఖరగ్‌పూర్‌లో ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ మకరంద్ మాధవ్ ఘంగ్రేకర్ కీలకోపన్యాసం చేశారు, మురుగునీటి శుద్ధి మరియు వనరుల పునరుద్ధరణకు సంబంధించిన వినూత్న వ్యూహాలను వివరించారు – వృత్తాకార బయో ఎకానమీలో కీలకమైన అంశాలు. వారం రోజుల పాటు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ నిపుణులచే గొప్ప సెషన్‌లను కలిగి ఉంది, బయోఫైనరీ డెవలప్‌మెంట్‌లోని సవాళ్లపై ఉద్దేశపూర్వకంగా చర్చించడానికి మరియు పాల్గొనేవారి మధ్య చురుకైన సంభాషణ ద్వారా సహకార పరిష్కారాలను అన్వేషించడానికి ప్యానెల్ చర్చ కూడా నిర్వహించబడింది. ఎఫ్‌డిపిని బయోటెక్నాలజీ విభాగం నుండి డాక్టర్ ఆశిష్ ప్రభు మరియు డాక్టర్ సూరజ్‌భన్ సెవ్దా సమన్వయం చేసారు, ఇది సెషన్‌లను సజావుగా నిర్వహించడం మరియు ప్రభావవంతమైన డెలివరీని నిర్ధారిస్తుంది.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్




జనగామ టౌన్ జూన్ 09(సూర్య):-జనగామ జిల్లాలో అధ్యక్షురాలైన బి. ఇందిరా ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ జరిగింది. ఇందుకుగాను మన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. జనగామ జిల్లాలో మొదటిగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు జనగామ చౌరస్తాలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది.మోదీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచిన విషయం అందరికి విదితమే. నిత్యవసరాలు ధరలు పెంచి, గ్యాస్ పెంచినందుకు గాను నెహ్రూ పార్క్ చౌరస్తా దగ్గర నిరసన ధర్న మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ డిసిసి కార్యాలయము నందు జరిగింది. దీనిలో జనగామకు సంబంధించిన జిల్లా ,బ్లాక్, బూత్ కమిటీ అధ్యక్షురాళ్లు మరియు కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇవ్వడంతో పాటు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని మరియు బూత్ లెవెల్ పటిష్టం చేయడానికి దిశా నిర్దేశించడం జరిగింది. ఇందులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.చివరిగా మన తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్నబియ్యం కార్యక్రమం ఒక లబ్ధిదారులైన షామీర్పేట్ గ్రామంలో గల కే.లక్ష్మి ఇంట్లో భోజనం చేయడం జరిగింది. వారితో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అనేది ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని చెప్పి గర్వంగా ఉందని చెప్పారు. గ్రామంలో ఉన్నవాళ్లు తెలంగాణ ప్రభుత్వానికి మరియు సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ధన్యవాదాలు చెప్పడం హర్షణీయంఇట్టి కార్యక్రమానికి జనగామ జిల్లాకు సంబంధించిన మహిళ కాంగ్రెస్ నేతలు పాల్గొనడం జరిగింధి.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



భీమదేవరపల్లి, జూన్ 09(మేజర్ న్యూస్ సూర్య):మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి తండాకు చెందిన బానోతు గోపాల్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. గోపాల్ శ్రీకృష్ణదేవరాయ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. విషయం తెలుసుకున్న ఆ పాఠశాల బాల్య మిత్రులు ఒకరికొకరు చర్చించుకుని తోచిన ఆర్థిక సహాయం అందించారు. ఇలా సమకూరిన రూ. 63 వేలు గోపాల్ భార్య సంగీత కు సోమవారం అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడంతో పలువురు వీరిని అభినందించారు.